సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం 11 నవంబర్ 2023 పేజీలు 8

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కొనుగోళ్లపై విచారణకు సిద్ధమా ?



-సీబీఐ , ఈ డి కి నేను లేఖ రాస్తా , నీవు సిద్ధమేనా ?

-కేసీఆర్ కు రేవంత్ సవాల్

-కోనాపూర్ రైతులు చనిపోతే అమ్మ గ్రామం గుర్తు రాలేదా ?

-గజ్వేల్ లో భూములు మింగి, కామారెడ్డి భూములపై కన్నేసావా ?

-కామారెడ్డి లో కేసీఆర్ పి రేవంత్ ఉగ్రరూపం

కామారెడ్డి , నవంబర్ 10( సూర్య ప్రతినిధి ) : తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాప్రతినిధుల కొనుగోలు పై సీబీఐ , ఈడి విచారణకు సిద్ధమా అంటూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు . ఈ మేరకు శుక్రవారం కామారెడ్డి లో నామినేషన్ వేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పై రేవంత్ తీవ్ర స్థాయిలో విరుచుకుడ్డారు.తనపై ఓట్ల కొనుగోలు ఆరోపణ చేస్తున్న కేసీఆర్ తెలంగాణ లో 40 ఎమ్మెల్యేలను , 12 మంది ఎమ్మెల్సీ లను , ఇద్దరు ఎంపి లను ఎంతకు కొనుగోలు చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఉద్యమ స్ఫూర్తి ని మంటగలిపి కొనుగోలు కేంద్రాలుగా రాజకీయాలను మార్చినట్లు దుయ్యబట్టారు. కామారెడ్డి ని బంగారు తునక చేస్తానని చెప్పిన కేసీఆర్ గజ్వేల్ ను ఏం చేశాడో చెప్పాలని సవాల్ విసిరారు. గజ్వేల్ లో

మిగతా 2వ పేజీ లో...

# కేసీఆర్ అవినీతితో రాష్ట్రం అధోగతి

...కర్ణాటక సిఎం సిద్దరామయ్య

మా సంక్షేమ పథకాలు చూస్తామంటే రండి

కర్ణాటకలో అద్భుతంగా 5 గ్యారెంటీ లు అమలు

....సిఎం కే సి ఆర్ పై తీవ్ర విమర్శలు .



కామారెడ్డి , నవంబర్ 10( సూర్య ప్రతినిధి) బీ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ తన అవినీతి తో అధోగతి పాలు చేశాడని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అంతకుముందు కాంగ్రెస్ నేతలతో కలిసి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటక లో తమ ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారం పై మండిపడ్డారు. తాము అమలు చేస్తున్న 5 గ్యారంటీలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని , బి ఆర్ ఎస్ నేతలు వస్తే తీసుకెళ్ళి చూపిస్తామన్నారు . కేసీఆర్ దోపిడి వల్లే తలసరి ఆదాయం పడిపోయిందని ఆరోపించారు. బిసి డిక్లరేషన్ వల్ల తెలంగాణ లో బిసిలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే పేదలకు మేలు జరుగుతుందని , లేదంటే ఒకే కుటుంబం బాగుపడుతుందని అన్నారు.

# కామారెడ్డిలో రేవంత్ నామినేషన్

హాజరైన కర్ణాటక సి ఎం సిద్ధరామయ్య,కాంగ్రెస్ నేత మాణిక్యం ఠాకూర్

భారీగా హాజరైన కార్యకర్తలు



కామారెడ్డి , నవంబర్ 10, ( సూర్య ప్రతినిధి ): కామారెడ్డి నుండి పోటీకి సిద్ధమైన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తోపాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్యం ఠాకూర్ , మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి లతో పాటు ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ మేరకు బుధవారం షబ్బీర్ అలీ , కాంగ్రెస్ రాష్ట్ర నేతలు

మిగతా 2వ పేజీ లో...

# ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ



నిజామాబాద్, నవంబర్ 10(సూర్య న్యూస్) : రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి లు శుక్రవారం నిజామాబాద్ రోడ్లు,భవనాల శాఖ అతిథి గృహంలో కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ గౌతమ్ సింగ్(ఐ.ఏ.ఎస్), వ్యయ పరిశీలకులు పాటిల్ చిన్మయి ప్రభాకర్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ లలిత్ నారాయణ్ సింగ్ సందు(ఐ.ఏ.ఎస్)లను కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకై చేపడుతున్న కార్యకలాపాల గురించి తెలియజేశారు.

**ఫిర్యాదులు, సలహాలు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు : కలెక్టర్**

కాగా, జిల్లాలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

మిగతా 2వ పేజీ లో...

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కొనుగోళ్లపై విచారణకు సిద్దమా ?

1000 ఎకరాలు కబ్జా చేసి , తన బంధువులకు వేలాది ఎకరాలు దోచి పెట్టాడని విమర్శించారు. మల్లన్న సాగర్ , కొండపోచమ్మ సాగర్ , రంగ నాయక్ సాగర్ లలో పేద ప్రజలను ముంచి , బంధువుల భూములను కాపాడుకున్నాడు అంటూ దుయ్యబట్టారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుని వారి భవిష్యత్తును నాశనం చేసినట్లు విమర్శించారు. ఒక్క పరీక్షను సక్రమంగా జరపని కేసీఆర్ తన కుటుంబం మాత్రం బాగుపడేలా పాలన చేశాడని అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే గంప బిసి నేత కాగా ఆయనే స్వయంగా పోటీ కి రమ్మన్నాడు అంటూ ఆయన్ను గంప కింద కమ్మాడని ఎద్దేవా చేశారు. బిసి సీటు లాక్కునే బదులు కొడుకు, అల్లుడి సీటు గుర్తు రాలేదా అంటూ ప్రశ్నించిన రేవంత్ , కామారెడ్డి చుట్టూ ఉ న్న భూముల కబ్జా కోసమే వస్తున్నట్లు విమర్శించారు.

### కామారెడ్డిలో రేవంత్ నామినేషన్

రేవంత్ తరపున నామినేషన్ దాఖలు చేయగా శుక్రవారం రేవంత్ రెడ్డి రెండో సెట్ నామినేషన్ వేశారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేషన్ వేసి బహిరంగ సభలో పాల్గొనగా శుక్రవారం రేవంత్ రెడ్డి నామినేషన్ వేశారు. తమ అధినేత కార్యక్రమం కావడం తో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రెండు రోజుల్లో వరుసగా ముఖ్యనేతల బహిరంగ సభలు జరగడం తో కామారెడ్డి లో రాజకీయ వేడి పెరిగింది. నామినేషన్ అనంతరం జరిగిన బహిరంగ సభలో రేవంత్ , కర్ణాటక సిఎం సిద్దరామయ్య లు ప్రజలుద్దేశించి మాట్లాడారు. షబ్బీర్ అలీ తో పాటు కాంగ్రెస్ ముఖ్యనేతలు వి హనుమంతరావు , సీపీఐ నేతలు చాడ వెంకట్ రెడ్డి , నారాయణ , టి జెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ

రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. జిల్లాలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ నియోజకవర్గాలకు వ్యయ పరిశీలకులుగా పాటిల్ చిన్మయ్ ప్రభాకర్ ఉన్నారని, ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్ సెల్ నెంబర్ 8332021903 కు ఫోన్ చేయవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుండి 5 .00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. సాధారణ పరిశీలకులుగా ఉన్న గౌతమ్ సింగ్ ను, సెల్ : 8332021749 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 10.30 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని తెలిపారు. అదేవిధంగా బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులైన ఏ.శక్తి ని సెల్: 8332021809 ద్వారా సంప్రదించవచ్చని, ఎస్సారెస్పీ అతిథి గృహంలో ప్రతి రోజు ఉదయం 3.00 నుండి 4.00 గంటల సమయంలో నేరుగా లువవచ్చని సూచించారు. సాధారణ పరిశీలకులు ఎం.సుబ్రా చక్రవర్తిని సెల్: 8332021738 ద్వారా సంప్రదించవచ్చని, ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్ లో ప్రతి రోజు ఉదయం 9.00 నుండి 10.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని సూచించారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు తాన్యాసింగ్ ను సెల్ : 8332021892 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని, బోధన్ ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో సాయంత్రం 4.00 నుండి 5.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని, సాధారణ పరిశీలకులు లలిత్ నారాయణ సింగ్ సందు ను సెల్: 8332025758 కు ఫోన్ చేసి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని, బోధన్ ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో సాయంత్రం 4.00 నుండి 5.00 గంటల మధ్యన నేరుగా కలువవచ్చని సూచించారు. సెలవు దినాలను మినహాయించి, మిగతా రోజుల్లో పరిశీలకులు ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు.

### అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత...

కంటేశ్వర్ నవంబర్ ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరంలో గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఓ అనాథ వృద్ధ శవానికి అంత్యక్రియలను నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ.3వ ఠాణా %ూ×%. ప్రవిణ్ అనుమతితో శుక్రవారం దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికనందు సంప్రదాయ పద్ధతిలో,అంతిమ సంస్కారాలు నిర్వహించారు.అనాధగా చనిపోయిన వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించడంలో,తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మద్ది గంగాధర్,ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ,కార్యవర్గ సభ్యులు మయూర్,జయదేవ్, మరియు 3వ ఠాణా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ్ పాఠశాలలో ఘనంగా 43వ వార్షికోత్సవ వేడుకలు





### అలరించిన చిన్నారుల నృత్యాలు...

కంటేశ్వర్ నవంబర్ 10 ( సూర్య న్యూస్ )విజయ్ పాఠశాల అధ్వర్యంలో మామిడిపల్లి శివారు లో గల అపురూప వెంకటేశ్వర ప్రాంగణం లో ఏర్పాటు చేసిన 43వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీదేవి తెలంగాణ అధికార భాష సంఘం ఛైర్పర్సన్,గౌరవ అతిథిలుగా సినీ నటి రాజశ్రీ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ ప్రతిమ రాజ్ హాజరయ్యారు.మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ.. విజయ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును ఇస్తూ ముందుకు వెళ్లడం ఎంతో గర్వ కారణం అని అన్నారు.43 సంవత్సరాలుగా పాఠశాలను నడుపుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్ది ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టిన ఘనత కూడా పాఠశాలకు ఉందన్నారు.ప్రస్తుత కాలంలో సెల్ఫోన్లను చూయించుకుంటూ అన్నం తిని పెంచే రోజులు వచ్చాయి,కానీ మా రోజుల్లో చందమామను చూపించి అన్నం తినిపించే తల్లిదండ్రులు ఉండేవారు అని అన్నారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సెల్ఫోన్లకు దూరంగా ఉంచితే మంచిదని హితవు పలికారు.విద్యార్థులు ఏ రంగంలో నిష్ణాతులు వారిని ఆ రంగంలో రాణించేలా ప్రోత్సహించాలని వారు కోరారు.విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు అవసరమని తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడమే ఇలాంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణం అని అన్నారు.పాఠశాల యాజమాన్యాన్ని ఆదర్శంగా తీసుకొని వారికి సపోర్ట్ చేస్తున్న తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తమకు చదువు చెప్పిన గురువుల పేరు నిలబెట్టాలని అన్నారు.అనంతరం ముఖ్య అతిథులను విజయ్ పాఠశాల తరపున మెమెంటో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ పాఠశాల కార్యదర్శి అమృతలత కరస్పాండెంట్ ప్రభాదేవి అకాడమిక్ డైరెక్టర్ వసంత అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత ప్రిన్సిపల్ విజేత, తార, రమాదేవి,లలిత దేవి,విజయ భారతి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో నామినేషన్ దాఖలు చేసిన భాజపా అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ

బాన్సువాడ టౌన్, నవంబర్ 10(సూర్య మేజర్న్యూస్): భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా యెండల లక్ష్మీనారాయణను బలపర్చడంతో ఆయన శుక్రవారం బాన్సువాడ ఎన్నికల అధికారికి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈనామినేషన్‌కి కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండే హాజరు కాగా నామినేషన్ అనంతరం యెండల లక్ష్మీనారాయణ మాట్లాడారు. బాన్సువాడ నియోజకవర్గంలో బిజెపి విజయం సాధిస్తుందని, బాన్సువాడ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్నటువంటి పోచారం శ్రీనివాస్ రెడ్డి అవినీతి అక్రమాలకు కుటుంబ పాలనకు అభివృద్ధి ఉదన్నారు. సామాన్య ప్రజలు ఎక్కడున్నారో ఇప్పుడు అక్కడే ఉన్నారని పేర్కొన్నారు. నాసిరకం డబుల్ బెడ్ రూమ్ కట్టి ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా రోడ్లు కాంట్రాక్టులు తన సొంత వ్యక్తులకి కేటాయించి అందులో నుండి కమిషన్ కొట్టేయడమే తప్ప చేసింది ఏంలేదన్నారు. తమ్ముడు శంభురెడ్డి ఎక్కడ లేఔట్స్ చేస్తే కొడుకు సురేందర్ రెడ్డి అక్కడ రోడ్లు వేస్తారని అన్ని తన కనుసన్నల్లోనే జరుగుతున్నా కూడా పట్టించుకోని స్థితిలో పోచారం ఉన్నాడని ధ్వజమెత్తారు. అవినీతి పాలనను అంతమొందించడానికొ బాన్సువాడ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజల సంపద అయినటువంటి ఇసుక, కంకర, మొరం దోచుకుంటున్న తన కుటుంబాన్ని ఆర్థికంగా బలంగా చేసుకుంటున్నాడని ఆయన అన్నారు తమ్ముడు శంభు రెడ్డి 100 ఎకరాలకు పైగా లేఔట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదు అని అన్నారు



నియోజకవర్గంలో ఏ ఒక్క నాయకుని గాని ఎదగకుండా తన కుమారులను రాజకీయ వారసులుగా తీర్చిదిద్దుతున్నారు కాని బాన్సువాడ నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని భారీ మెజార్టీతో గెలిపిస్తారని పోచారం కుటుంబ పాలనను అంతం చేస్తారని ఆయన ధీయా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి ఎండల లక్ష్మీనారాయణ. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూర హనుమాన్లు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి పట్టణ కార్యదర్శి కోణాల గంగారెడ్డి, బిజెపి బీర్కూరు మాజీ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తా

### .. కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 10(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఇంకొన్ని రోజుల్లో ఇలాంటి వాటికి చరమ గీతం పాడుతామన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో బాన్సువాడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడిని కాబట్టి ఆచితూచి నిర్ణయాలు తీసుకుని, తనకు టికెట్ కేటాయించారు అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై,పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. కాంగ్రెస్‌లో తాను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సీటు అడిగానని, లేనిపక్షంలో ఎంపీ స్థానానికి టికెట్ కేటాయించాలని కోరానన్నారు. అధిష్ఠానం మాత్రం బాన్సువాడ లోనే పోటీ చేయాలని, ఇక్కడికి పంపించారన్నారు. ప్రజలు కూడా నన్ను సాదరంగా ఆహ్వానించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు భూములను పంపిణీ చేస్తామన్నారు. బాన్సువాడలో తెలంగాణ వచ్చిన తర్వాత ఈ 10 సంవత్సరాలలో ప్రజలు భయాందోళనలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశానని, అప్పుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, తెరాస పార్టీలోకి తాను తీసుకొచ్చానని గుర్తు చేశారు. భరాసాలో కుటుంబపాలన నడుస్తుందని, కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావుల తప్ప వేరే నాయకులు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఇంకొన్ని రోజుల్లో ఈ దుర్మార్గపు పాలన అంతమవుతుందన్నారు. ప్రజలు ఓటు వేసి ఆశీర్వదిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు . ఆయన వెంట కాంగ్రెస్ నేతలు, ప్రతాప్ సింగ్ రాథోడ్, చందూర్ శ్రీనివాస్ గౌడ్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, కూనిపూర్ రాజిరెడ్డి, ఇందూర్ చంద్రశేఖర్, సీతాయపల్లి అంజాద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వారి ధాన్యం ఆరబెట్టితే కేసు నమోదు చేస్తాం:పోలీస్ కమిషనర్



నిజామాబాద్, నవంబర్ 10 ( సూర్య న్యూస్ )రోడ్లపై వారి ధాన్యాన్ని ఆరబెట్టుకోవద్దని రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు కమిషనర్ కల్మేశ్వర్ సింగనవర్ శుక్రవారం ఒక పత్రిక పట్టణంలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. జిల్లాలో వరి ధాన్యం కోతలు జరుగుతున్నందున అందరి అండర్ సెక్షన్ 304 – %శ్రీశ్రీ% ఐపీసీ ప్రకారం ఇలా ఆరబెట్టిన ధాన్యల వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఎవరైనా మరణించినచో, అట్టి ఆరబెట్టిన యాజమాన్యానికి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తామని తెలియజేశారు. జిల్లాలో వరి ధాన్యం కోతలు జరుగుతు న్నందున అట్టి వరి ధాన్యం ఎండలో ఆరబెట్టడానికి జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు మరియు సర్వీసురోడ్డులలో అట్టి వరి ధాన్యం ఎండబెట్టుకోవడానికి వాడుకుంటుంన్నందున గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అట్టిరోడ్డు ప్రమాదాలలో చాలా మంది తమ విలువైన ప్రాణాలను సైతం వదులుతున్నారు. చాలా మంది క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారు. ఉదహారణకు ముగుపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది : 3–11–2023 నాడు కాస్బాగ్ తాండ రోడ్డులో వరి ధాన్యాలు ఆరబెట్టడం వలన ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న మహిళా ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి వరి ధాన్యం ఎండబెట్టిన యాజమాని బాధావత్ గణపతి పై అండర్ సెక్షన్ 304 – ? ఐ.పి.సి ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టినేరానికి హత్యా నేరం సమానంగా పరిగణించ–బడును. దీనికి గాను 10 సంవత్సరాల వరకు కఠిన కారాగారా శిక్ష విధించే అవకాశం గలదు.

జామాబాద్ జిల్లాలో గతంలో వరి ధాన్యం ఆరబెట్టడం ద్వారా జరిగిన ప్రమాదాల యొక్క వివరాలు ఈ దిగువ విధంగ గలవులి.

1. 2021 సంవత్సరంలో మొత్తం కేసులుా 04 నమోదు ,
మృతులు సంఖ్యాా03
క్షతగాత్రుల సంఖ్యాా01.
2. 2022 సంవత్సరంలో మొత్తం కేసులుా. 06 నమోదు,
మృతుల సంఖ్యాా 05
క్షతగాత్రుల సంఖ్యాా 01
3. 2023 వ సంవత్సర 11వ నెల 8వ తేదీ వరకు మొత్తం కేసులు నమోదు ా 05
మృతుల సంఖ్య 04
క్షతగాత్రుల సంఖ్యాా03

ఇలా వరి దాన్యం ను రోడ్డుపై ఆరబెట్టడం వలన జరిగే ప్రమాదాలపై భారతదేశ శిక్ష స్మృతి ( %ఖూజ%) ప్రకారంగా మీ పై చట్ట రీత్య చర్యలు తీసుకోవడానికి ఆస్కారం గలదులి.

లిఅండర్ సెక్షన్ 304 –? ఐ.పి.సిలి ప్రకారం ఇలా ఆరబెట్టిన ధాన్యల వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ఎవ్వరయిన మరణించినచో, అట్టి ఆరబెట్టిన యాజమానికి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుంది. అంతే కాకుండా కేసు విచారణ అనంతరం 10 సంవత్సరాల జైలు శిక్ష / జరిమాన విధించే ఆస్కారం గలదు.

లిఅండర్ సెక్షన్ 188 ఐ.పి.సిలి ప్రకారం ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా వరి ధాన్యం జాతీయ రహదారులపై మరియు రాష్ట్ర రహదారులపై ,సర్వీసు రహదారులపై ఆరబెట్టినందున అట్టి యాజమానికి 6 నెలల జైలు శిక్ష / 1000 రూపాయల జరిమాన విధించే ఆస్కారం గలదు.

లిఅండర్ సెక్షన్ 283 ఐ.పి.సిలి ప్రకారం ఎదైన పబ్లిక్ మార్గాంలో వరి ధాన్యం ఆరబెట్టడం ద్వారా ఏదైన వ్యక్తికి ప్రమాదం, ఆటంకం లేదా గాయం కలిగినట్లయితే అట్టి వారిపై కోర్టు వారి ద్వారా శిక్షించబడుతారు.

లిఅండర్ సెక్షన్ 341 ఐ.పి.సిలి ప్రకారం మీరు జాతీయ రహదారులపై వరిధాన్యం ఆరబెట్టినందుకు చర్యలు తీసుకోబడును, దీనికి గాను అట్టి ఆరబెట్టిన యాజమానికి 1 నెల జైలు శిక్ష / 500 రూపాయల జరిమాన విధించే ఆస్కారం గలదు.

లిఅండర్ సెక్షన్ 337 ఐ.పి.సిలి ప్రకారం ఇలా ఆరబెట్టిన ధాన్యల వలన రోడ్డు ప్రమాదాలు జరిగి సాధారణ గాయం అయినచో, అట్టి ఆరబెట్టిన యాజమానికి 6 నెలల జైలు శిక్ష/ 500 రూపాయల జరిమాన విధించే ఆస్కారం గలదు.

లిఅండర్ సెక్షన్ 338 ఐ.పి.సిలి ప్రకారం ఇలా ఆరబెట్టిన ధాన్యల వలన రోడ్డు ప్రమాదాలు జరిగి తీవ్ర గాయలు అయినచో, అట్టి ఆరబెట్టిన యాజమానికి 2 సంవత్సరాల జైలు శిక్ష / 1000 రూపాయల జరిమాన విధించే ఆస్కారం గలదు.

లిపి.డి.పి.పి యాక్టు సెక్షన్ 3లి ప్రకారంగా ఎవ్వరయిన ప్రజల యొక్క ఆస్తులు అనగా రోడ్లు, భవనాలు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులను ద్వంసం చేసిన ఆస్తులను అనగా పబ్లిక్ రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టడం వలన రోడ్లు ద్వంసం అయ్యే అవకాశాలు ఉన్నందున సదరు యాజమాన్యం పై ఈ సెక్షన్ ప్రకారంగా కూడా చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును.

కావున రైతు మిత్రులకు విజ్ఞాప్తి చేయునది ఏమనగా వరి ధాన్యాలను ఎట్టి పరిస్థితిలో మీరు జాతీయ రహదారులు గాని దాన్ని ఆనుకొని ఉన్న సర్వీసు రోడ్డులపైన గాని లేక ఏ ఇతర పబ్లిక్ రహదారులపై గాని ఆరబెట్టకుండా ఉండి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా మాతో సహకరించగలరని ప్రార్ధనా.

## కవితతో కలిసి నామినేషన్ వేసిన బిగల..



ఇందూరు, నవంబర్ 10( సూర్య న్యూస్)లినిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గణేష్ బిగాల నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వీర తిలకం దిద్దారు.లి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా కారు నడుపుతూ ఎమ్మెల్యే గణేష్ బిగాల ని నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్లి నామినేషన్ వేయించారు.లిఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ,బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.లి

## బాన్సువాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారంను గెలిపించండి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 10(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచిన పోచారం శ్రీనివాస్రెడ్డిని ప్రజలందరూ తమ ఓటు ద్వారా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు బాన్సువాడ పట్టణకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహంచారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచి, రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిపిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డిదేనని, ఆయన గెలిపించుకుని కృతజ్ఞత చాటుకోవాలని ఓటర్లకు బరాసనేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని19 వార్డ్ గౌలిగూడలో టిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్రెడ్డిని గెలిపించాలని నేతలు పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం చేశారు. శ్రీనివాస్రెడ్డి ప్రజల మనిషి, రాజకీయలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తున్న నాయకుడు అన్నారు.



ఆయనకు ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గురువినయ్కుమార్, పాత బాలకృష్ణ, ఎజాజ్, సీనియర్ నాయకులు వహబ్, వర్మ, వెంకన్నసేటు, వార్డు కౌన్సిలర్ హైమద్, ఖయ్యూం, మల్సబ్ , శంకర్ గౌలిగూడ, వెంకటి గౌలిగూడ, అతీకు, రాజు రైటర్ , మధుసూదన్ రెడ్డి, వనం గంగాధర్ లతీఫ్ రిపోర్టర్, శ్రీనివాస్ గౌడ్, మాసాని మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి : మంత్రి వేముల



భీమ్‌గల్ ,నవంబర్ 10(సూర్య న్యూస్)గత పదేళ్లుగా అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వదించాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంచి పరిపాలన అందించే నాయకులు కావాలో 60 ఏండ్లు గోస పెట్టిన పార్టీల పాలన కావాలో ప్రజలు ఆలోచన చేయాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమ్‌గల్, ఎర్గట్ల, వేల్పూర్, మోర్తాడ్ మండలాల నుండి బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ లోకి ఆహ్వానించిన మంత్రి గులాబీ కండువాలు కప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేందుకు ఆరు గ్యారంటీల హామీలతో ప్రజల ముందుకు వస్తుందని, వారు ప్రజల వద్దకు వస్తే కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఆరు గ్యారంటీ హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నీలాదీయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జనరంజక పాలన చూసి బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల ప్రజలు స్వచ్చందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎర్గట్ల మండలం తొర్తి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొన్ పాల్ గణేష్, తడ్ పాకాల నుండి బీజేపీ, బీస్పీ, మోర్తాడ్ మండలం శెట్పల్లి కాంగ్రెస్ నాయకులు, వేల్పూర్ మండలం లక్కోరా మైనారిటీ సోదరులు, భీంగల్ మండలం బెజ్జోరా నుండి 25 మంది యూత్ సభ్యులు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండలం ఓడ్యాట్ కు చెందిన గొల్ల యాదవ సంఘం మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరు గత తొమ్మిది ఏండ్లుగా చేసిన అభివృద్ధి ని ఇంటింటికి వివరించాలన్నారు. ఒక్కొక్కరు సైనుకుడిలా మారి కారు గుర్తుకు ఓటు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయా మండలాల బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. బెజ్జోరా నుండి సుమన్ ఉన్నారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ...



భీమ్‌గల్ ,నవంబర్ 10(సూర్య న్యూస్)రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్ల స్వీకరణకు స్వీకారం చుట్టింది. అందులో భాగంగా బాల్కొండ నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి నామినేషన్లను తీసుకున్నారు. నామినేషన్ ల సందర్భంగా వివిధ పార్టీ ల అభ్యర్థులు నామినేషన్ వేసే సందర్భంగా ఎలాంటి అల్లర్లు, ఇబ్బందులు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ర్యాలీ ల సందర్భంగా అల్లర్లు జరిగే అవకాశం లేకుండా ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చంద్ర, భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు. నామినేషన్ కేంద్రానికి ఇరు వైపులా వంద మీటర్ల వరకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించి ప్రజలతో పాటు రాజకీయ పార్టీ ల వారు నిబంధనలు అతిక్రమించకుండా చర్యలు తీసుకున్నారు.ఎన్నికల సందర్భంగా బాల్కొండ నియోజకవర్గంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చంద్ర ఆధ్వర్యంలో భీంగల్ సీఐ వెంకటేశ్వర్లు నేత్రుత్వంలో బాల్కొండ నియోజకవర్గం లోని వివిధ మండలాల ఎస్సైలు హరిబాబు, అనిల్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు బందో బస్తు లో పాల్గొన్నారు. సివిల్, బీఎస్ఎఫ్ పోలీసుల సహకారం తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా ముగించిన పోలీసులను శభాష్ అంటూ అభినందిస్తున్నారు.

## జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



గాంధారి (ఎల్లారెడ్డి సూర్య ): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. శుక్రవారం రామారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేశారు. మొదటగా మండలంలోని గొల్లపల్లి పర్యటించారు తర్వాత మోషంపూర్, ఉప్పల్వాయి గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే పథకాల గురించి ప్రజలకు వివరించారు. పార్టీ అధికారం లోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారంటీ కార్యక్రమాలను వివరించారు. ప్రతి పేద మహిళా ఖాతాలోకి 2500 జమ చేస్తామని అన్నారు. విద్యార్థులకు విద్యా గ్యారంటీ కార్డ్ ఇస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ 500 కే అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ఎన్నికలలో ఎమ్మెల్యే గా గెలిచిన నల్లమడుగు సురేందర్ నియోజకవర్గానికి చేసింది శూన్యం అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి కూడా సరిగ్గా అమలు కాలేదని అన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారాను అని చెప్పిన సురేందర్ తాను మాత్రం చాలా అభివృద్ధి చెందారని, స్వంత ప్రయోజనాలకే బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయాడని ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తాను గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే జీతంలో ఒక రూపాయి తీసుకోని మిగతా ప్రజల సంక్షేమానికి ఖర్చు చేస్తానని మదన్ మోహన్ రావు హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో మదన్ మోహన్ రావు కు కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు..

## బిఆరెస్ పార్టీలో చేరిన 40 మంది అంబం యువకులు



అంబం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలకుచెందిన సుమారు 30 మంది యువకులు బిఆరెస్ పార్టీలోచేరారు.కాంగ్రెస్,బీజేపీ పార్టీలను వీడి ఎంపీపీ శ్రీనివాస్ఆధ్వర్యంలో బిఆరెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే షకీల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బిఆరెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆరెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు.

## బిజెపి పార్టీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి నామినేషన్ దాఖలు.



ఇందూరు, నవంబర్ 10 (సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసి ఆర్డిఓ వినోద్ కుమార్ రిటర్నింగ్ ఎలక్షన్ అధికారి పార్టీ బీఫాంతో నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి అంగు ఆర్భాటాలు లేకుండా కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలు విచ్చేసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు







నిజాంబాద్ టౌన్ ,నవంబర్ 10 (సూర్య న్యూస్)ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఎన్నికల నామినేషన్ ను దాఖలు చేసారు . .ఇప్పటికే ఆయన తరపున కాంగ్రెస్ నాయకులు రెండు సెట్ నామినేషన్ దాఖలు చేసినప్పటికీ పార్టీ అభ్యర్థిగా అధికారికంగా బీఫారంతో శుక్రవారం నామినేషన్ వేశారు. మొదట కోటర్మూర్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు అబినులు ర్యాలీతో ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి %తీఎశీ% వినోద్ ఎలక్షన్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలోని ఆర్మూర్. మాక్లూర్. నందిపేట్ మండలాల నుండి 30 వేల వరకు మహిళలు యువకులు బైక్ %ఎయ% సౌండ్ తో పెర్కిట్. కోటర్మూర్. మామిడిపల్లి. ఆర్మూర్ రోడ్ లు కాంగ్రెస్ పార్టీ అభిమానుల తో కిట కిట లాడాయి. ఆర్మూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురడం ఖాయమని. నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ 6 పతకాలు ప్రజలకు వివరించాలన్నారు

ఈ కార్యక్రమం మార చంద్రమోహన్. శ్రీనివాస్ రెడ్డి. పోచన్న. సాయిరెడ్డి. అసిఫ్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మద్దతు కమలం పువ్వుకే బిజెపి అభ్యర్థిదన్ పాల్ సూర్యనారాయణ



ఇందూర్, నవంబర్ 10 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని 21వ డివిజన్ లోనీ ఎల్లమ్మ గుట్ట లో బిజెపి అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలంతా కమలం పువ్వు కు వేసి భారీ మెజార్టీ గెలిపిస్తామని భోరోసా కల్పిస్తున్నారు అని అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనుసు ను గెలుచుకుంది అని అన్నారు రాష్ట్రంలో కూడా బిజెపి కి ఓటు వేస్తే మోదీ పాలనా అదే విదంగా ఉంటుంది అని అన్నారు అన్ని పార్టీ లకు అవకాశం ఇచ్చారు ఒక్క సారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని అన్నారు నా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని భవిష్యత్తులో కూడా ఇదే విదంగా ఉంటది అన్నారు నా ట్రస్ట్ ద్వారా కుల మతాల కు అతీతంగా సేవ కార్యక్రమాలు చేశానని అన్నారు ఈ కార్యక్రమం లో 21 వ డివిజన్ ఇంచార్జి దొంతుల రవి, 20 వ డివిజన్ కార్పొరేటర్ న్యాలం రాజు, పంచారెడ్డి లావణ్య లింగం, పంచారెడ్డి ప్రవళిక, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,%ంఎ% మోర్చా అధ్యక్షులు %దీ=% శివ ప్రసాద్, మైనార్టీ అధ్యక్షులు కైసార్,డివిజన్ నాయకులు, బిట్టు, రాజేందర్ పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్



కలెక్టరేట్, నవంబర్ 10 (సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డి శుక్రవారం ఎలాంటి అంగు ఆర్భాటం లేకుండా నాయకులతో కలిసి మండల తాసిల్దార్ కార్యాలయం కు విచ్చేసి ఆర్డీవో వినోద్ కుమార్ రిటర్నింగ్ ఎలక్షన్ అధికారి బి ఆర్ ఎస్ పార్టీ బి ఫామ్ తో నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పస్కా నరసయ్య. డాక్టర్ మధు శేఖర్. కోటపాటి నరసింహనాయుడు. సి ఏ రాజశేఖర్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ లో చేరిన రాంపూర్ గడ్డ సర్పంచ్

గాంధారి :(సూర్య ) : కాంగ్రెస్ పార్టీ లోకి రోజు రోజుకు చేరికలు పెరుగుతున్నాయి. అందులో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎక్కువగా చేరుతున్నారు. శుక్రవారం గాంధారి మండలం రాంపూర్ గడ్డ సర్పంచ్ భాగ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భాగ్య నాయక్ ను కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పరమేష్ బండారి తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్, కబ్జాల కు కేరప్ అడ్రస్ బిగల మిస్టర్ దేవలప్మెంట్ బిజెపి అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఫైర్



నిజామాబాద్ ,నవంబర్ 10 (సూర్య న్యూస్) బిజెపి జిల్లా కార్యాలయం లో దన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ అర్బన్ %మీూ% బిగల కు మొన్న నా నామినేషన్ ర్యాలీ చుసిన తరువాత నుంచి ఓటమి భయం పట్టుకుంది కమిషన్ లకు, కబ్జాలకు కేరప్ అడ్రస్ బిగల నేను 2 ఎకరాలు కాదు 2గజాలు కబ్జా చేసిన నేను దాన్ని 10ఇంతలు అర్బన్ అభివృద్ధి కి ఇస్తా నేను పక్క లోకల్ నువ్వు నాన్ లోకల్ నీకు ఎక్కడ ఏమి ఉందో కూడా తెలియదు ఒక వేల నా పేరు మీద ఉన్నటు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం నువ్వు సిద్ధమా మిస్టర్ దేవలప్మెంట్ అని చెప్పుకొనే బిగల గణేష్ నీ కబ్జాలా చిట్టా మరియు నీ అవినీతి ఈ నెల 13 నుంచి 28 వరకు రోజు కు ఒక సినిమా చూపిస్త అన్నారు నీ ఛాలెంజ్ కు రెడీ గా ఉన్న ఈ నెల 13 వ తేదీన 10గంటలకు కంటేశ్వర్ చౌరస్తా లోన లేక నువ్వు కట్టిన డబుల్ బెడ్ రూమ్ దగ్గర లేక 8 వ డివిజన్ లోని సాయినగర్ లో చౌరస్తా లోన నేను ఒక్కడినే వస్తా నీకు దమ్ము ఉంటే రా నువ్వు కబ్జాల, కు ఫేక్ డాక్యుమెంట్ లకు,దౌర్జన్యలకు కేరప్ నువ్వు నా మీద నువ్వు మాట్లాడటం కాదు నేను ఆధారాల తో వస్తా నీ తాటాకు చెప్పులకు నేను మరియి మా కార్యకర్తలు బయపడే వారు ఎవరు లేరు నిన్న మాజీ ఎంపీ సోదరి నేను ధనవంతుడి నీ అని ఎదో అన్నది అంట పార్లమెంట్ ప్రజలు ఓడగొట్టిన నుంచి ఏమి మాట్లాడ్తుందో ఆమె కె తెలుస్తలేదు ఇప్పటికైనా పద్ధతి మార్చుకో నేను ధనవంతుడి నే కావచ్చు కస్టపడి పైకి వచ్చినా ప్రజల కోసం సేవ చేస్తున్న నేను సేవకుడిగా సేవ చేయడానికే రాజకీయాల్లో వచ్చాను మీ లాగా అడ్డాగోలు సంపాదించి రాలె బారాబర్ ప్రజల కు సేవ చేస్తా నేను కమిషన్ లకు కబ్జాల కు దూరం ప్రజలు అన్ని గమనిస్తున్నారు నువ్వా కబ్జాల మీద ఆరోపణలు చేయడం నేను 100%%+ూ% చెల్లిస్తున్నాననీ అన్నారు నీతి వంతమైన రాజకీయం చేస్తున్న. ఆ డబ్బుతోనే రాజకీయాలు చేస్తున్న వైష్యులు అంటే ఆధ్యాత్మికతకు, ధర్మానికి ప్రతీకలు. మన సామజిక వర్గానికి చెందిన డాక్టర్ ను బెదిరించి భూమి లాక్కునవ్, పోలీస్ డిపార్ట్మెంట్ వ్యక్తిని భయపెట్టి బుమీ గుంజ్జుకున్నావ్ కొత్త కలెక్టర్ కార్యాలయం దగ్గర నీ స్థలం ఉంటే డ్రైనేజి అలెన్మెంట్ మార్చావు. మాస్టర్ ఫ్లాన్ పేరిట ఇష్టం వచ్చినట్టు జోన్ లు మార్చావు కబ్జాలకు పాల్పడ్డావు %ఎశ్రీు% అరాచకాలకు 50మంది బాధితులు ఉన్నారు లేకపోతే నికు ప్రజలు 30 వ తేదీనా సమాధానం చేప్తారు అన్నారు రిటైర్ అయినా మున్సిపల్ అధికారులను వెంట పెట్టుకుంటున్నావ్ నీకు అన్ని తెలుస్తాయి కదా నోటిఫికేషన్ వచ్చిన నుంచి క్యాంపు కార్యాలయం కాళీ చేస్తలేవు సోయి లేదా దద్దమ్మ రౌడీ ఇజమా లేక అహకారమా ఎలా మిస్టర్ దేవులప్మెంట్ 13 నుంచి నేను ఏంటో చుపిస్తా అన్నారు ఇప్పుడే అట మొదలైయింది అని తీవ్ర స్థాయి లో ద్వజం ఎత్తరు ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపీడీ స్రవంతి రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు,ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక, మాస్టర్ శంకర్,మండలం%ఎ% అధ్యక్షులు పుట్ట వీరేందర్, గడ్డం రాజు, బద్దం కిషన్, కుమార్, భాస్కర్, ఆనంద్ పాల్గొన్నారు

## చద్మల్ లో అక్రమ మద్యం స్వాధీనం

గాంధారి (సూర్య ): గాంధారి మండలంలోని చద్మల్ గ్రామంలో నిల్వ ఉంచిన అక్రమ మధ్యాన్ని స్వాధీనం చేసినట్లు ఎస్ఇ ప్రేమ్ దీప్ తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేసి 2700 రూపాయల విలువ చేసే మధ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల వెల గ్రామాలలో అక్రమంగా మద్యం నిల్వ చేయడం కానీ, విక్రయించడం కానీ చేయవద్దని గ్రామ ప్రజలకు ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణతో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం బాగుపడింది.... కేంద్రమంత్రి అర్జున్ ముండా..

## నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఎండల లక్ష్మి నారాయణ..





నిజామాబాద్ ,నవంబర్ 10 (సూర్య న్యూస్)తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియమాకల పేరుతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించినప్పటికీ కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి అర్జున్ ముండా అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన కేంద్ర మంత్రి అర్జున్ ముండాకు పట్టణ అధ్యక్షుడు గుడుగుట్ల శ్రీనివాస్ నివాసంలో అల్పాహారం చేశారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు కేటాయించినప్పటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా పేర్లు మార్చి స్వార్ధ రాజకీయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెరలేపారన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీ వల్ల నిరుద్యోగ యువత భవిష్యత్తు నాశనం కావడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహణ లోపమేనని ఆయన ఆరోపించారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇండ్లను చూపెడుతున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ దేశ ప్రధాని ప్రకటించారని రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి నియోజకవర్గ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గే, దొరబాబు, చిదుర సాయిలు,అర్సపల్లి సాయి రెడ్డి, పైడిమల లక్ష్మీనారాయణ, భూపాల్ రెడ్డి, డాకయ్య, హన్మండ్లు యాదవ్,యాదవ్,గుడుగుట్ల శ్రీనివాస్, కోనాల గంగారెడ్డి, రాజాసింగ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ అర్బన్ లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రజా నాయకుడు పడకంటి రాము

నిజామాబాద్ నవంబర్ 10(సూర్య న్యూస్)నిజామాబాద్ ప్రజల తరపున గత 8సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ప్రజా సమస్యలు తీర్చటంలో ఎల్లప్పుడూ ధైర్యంగా ముందుండే నిజాయితీ గల యువ కెరటం పడకంటి రాము 2018 ఎన్నికల తర్వాత నిజామాబాద్ ప్రజలకు చాలా దగ్గరై నిత్యం ప్రజల్లో ఉంటూ అందరి ప్రోత్సాహం తో రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రత్యక్షంగా పోరాడేందుకు ఇవాళ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి తనని బలపర్చే బలగం తన సతీమణి సాత్విక, మిత్రులు కట్ట సతీష్,కట్ట అర్చన,కొండ సంధ్య తో కలిసి నీలకంటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తాను నిజామాబాద్ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎందరో అధికారులతో నాయకులతో మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో తన ప్రశ్నించే గొంతును నొక్కడానికి తనపై కొందరు నాయకులు రౌడీలతో కలిసి దాడులు చేసినప్పటికీ భయపడకుండా డబ్బులకు లొంగకుండా ప్రజా సమస్యలు ఎన్నో తీరుస్తూ నిత్యం ప్రజలకు




అందుబాటులో ఉంటూ సామాన్యులకు ప్రతినిధిగా నిలబడుతున్న ఒకసామాన్యుడిగా తాను ప్రజల పక్షాన చేసే పోరాటానికి ప్రజలంతా మద్దతు ఇస్తూ తనకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించి సామాన్యుడి శక్తిని ప్రపంచానికి తెలిసేలా చేసేందుకు నిజామాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ ప్రాంతంగా మార్చటానికి పార్టీలను చూడకుండా డబ్బులు పంచుతూ మాయమాటలు చెప్పే నాయకులకు ఓటేయకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని నిజామాబాద్ ప్రజల్ని విజ్ఞప్తి చేసారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ స్ కార్యకర్తలు

కమ్మర్పల్లి నవంబర్ 10(సూర్యన్యూస్)నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజవర్గం కమ్మరపల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాల్కొండ బిఆర్ స్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను హాసకొత్తూర్ గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు . కార్యకర్తలు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి మళ్లీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఇందుకు గల కారణం బాల్కొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ గ్రామానికి బీఆర్ స్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు మరియు ఆయా కుల సంఘాలకు భవన నిర్మాణల నిధులు మంజూరు చేయడంలో చాలా కృషి చేశారు, అంతేకాకుండా బాల్కొండ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కుల మతాలకతీతంగా అందరిని కలుపుకొని ముందుకు కొనసాగడంలో మా అభ్యర్థి బాల్కొండ నియోజకవర్గ పెద్ద మనస్సు ఉన్న



సీనియర్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ముందంజలో ఉంటారని హాసకొత్తూర్ గ్రామ కార్యకర్తలు ఆనంద వ్యక్తం చేశారు.

# ఆర్మూర్ లో వార్ వన్ సైడ్..నా గెలుపు డిసైడ్

**-మీ ఓటుతో అభివృద్ధి రూటులో దూసుకెళ్లుతా**

**-"కారు" స్పీడ్ నాపడం ఎవరితరం కాదు**

**-ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదు**

**-ఈ రెండు పార్టీలకు ఓటు సంక్షేమ పథకాలకు చేటు**

**-నేను పిలిస్తే పలికే మీ ఇంటి బిడ్డను**

**-పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న**

**-ప్రజాఆశీర్వాద సభల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి**

**- శాపూర్,తొండకూర్, దత్తాపూర్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

నిజామాబాద్, నవంబర్10(సూర్య న్యూస్)ఆర్మూర్ నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ , తన గెలుపు డిసైడ్ అని

బీఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండలంలోని శాపూర్, డొంకేశ్వర్ మండలంలోని తొండకూర్, దత్తాపూర్ గ్రామాలలో శుక్రవారం పెద్ద ఎత్తున 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించిన జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి మళ్లీ బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని, తనను దీవించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు ఆయా గ్రామాలలో ప్రజలు నీరాజనాలు పట్టారు. డప్పు,వాయిద్యాలు,మేళ తాళ్లాలతో ప్రజలు మంగళ హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో కేరింతలు కొడుతూ తమ అభిమాన నేతను ఘనంగా స్వాగతించారు.. జై జీవనన్న, జై కేసీఆర్ నినాదాలతో శాపూర్, తొండకూర్, దత్తాపూర్ గ్రామాలు మారు మోగాయి.

ఈ సందర్భంగా మూడు గ్రామాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ శాపూర్, తొండకూర్, దత్తాపూర్ గ్రామాల ప్రగతి నివేదికలను ప్రజల ముందు ఉంచారు.

తనకు అభివృద్ధి, ప్రజాసంక్షేమం తప్ప మరో పనిలేదన్నారు.



మళ్లీ మీ ఓటుతో అభివృద్ధి రూటులో దూసుకెళ్లుతా.

సబ్బండ వర్గాల ఆశీస్సులు నాకున్నంత కాలం "కారు" స్పీడ్ నాపడం ఎవరితరం కాదు.

ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు చేటు కలుగుతుంది.

కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్క రోజైన మీ ఊరికొచ్చారా?.

ఒక్కసారైనా ఎలా ఉన్నారని మిమ్మల్ని పలకరించారా?. అసలు ఏ ఊరికి ఎటు వెళ్ళాలో కనీసం దారైన వారికి తెలుసా? ఈ పదేళ్ళలో జరిగిన అభివృద్ధిలో కాంగ్రెస్, బీజేపీలకు నయాపైస వాటా ఉందా?.

నేను పిలిస్తే పలికే మీ ఇంటి బిడ్డను. మీ మంచి చెడులకొచ్చా. మీకే కష్టమొచ్చినా నేనున్నానంటూ మీకండగా నిలిచా.

పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న.

ఈ ప్రగతి రథం మరింత ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి అని జీవన్ రెడ్డి అర్థించారు.

"ఆర్మూర్ గడ్డపై రౌడీయిజం సాగదు. కాంగ్రెస్ ఒక అవినీతి పార్టీ. బీజేపీ ఒక అవకాశవాద పార్టీ.

ఈ రెండు పార్టీల దరిద్రం మనకు అవసరం లేదు.

"కారు"జోరులో కాంగ్రెస్, బీజేపీ కొట్టుకుపోవడం ఖాయం.

బీఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టో పేద ప్రజల కు వరం. మన మేనిఫెస్టోను ప్రతి గడప గడపకు తీసుకు వెళ్ళాలి.

రైతు బంధు నిధులు ఎకరాకు 10 వేల నుంచి మళ్లీ మనం అధికారంలోకి రాగానే 16 వేలు,

పింఛన్లు 5 వేలకు పెంచడం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేల నెలసరి భృతి, రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6



కిలోల సన్నబియ్యం సరఫరా వంటి అంశాలతో ఉన్న మన ఎన్నికల మేనిఫెస్టోపై ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నేను చేసిన శ్రమను గుర్తించండి.

3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.

నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు,

62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతోంది.

ఆర్మూర్ లో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేస్తున్నాం.

సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు,

రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన నిర్మాణం, నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు, 11 బైపాస్ రోడ్లు, ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్, కొత్తగా డొంకేశ్వర్, ఆలూరు మండలాల ఏర్పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు, మరో అయిదు వేల మందికి

ఎల్ వోసీ చెక్కులు ఇప్పించడం, 450 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొత్తం నియోజకవర్గంలోని 81 గ్రామాలకు, 36 వార్డులకు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీళ్లు సరఫరా, రూ. 120కోట్లతో పత్తేపూర్-చేపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలని ఆయన పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఒక లక్షా 116 రూపాయల చొప్పున ఇస్తూ 15వేల నుంచి 20వేల మంది పేదింటి ఆడ పిల్లల పెండ్లిండ్లు జరిపించాం. గుండ్ల చెరువు ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేశా. నాయీ బ్రాహ్మణ, రజక సోదరులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇంత అభివృద్ధి గతంలో ఎప్పుడైనా చూసారా?. ఈ అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించి మళ్ళీ మీ బిడ్డను ఆదరించండి అని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి భారీ ర్యాలీ.....



**- బొగ్గుగుడిసె నుండి మద్నూర్ వరకు ర్యాలీ.**

**- అభిమానులు,జన సంద్రోహం మధ్య నామినేషన్ దాఖలు.**

**- భారీ ద్విచక్రవాహన ర్యాలీ.**




**- అనంతరం కార్యకర్తలతో సభ.**

పిట్లం,నవంబర్10,(సూర్య మేజర్ న్యూస్) జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మికాంత్ రావ్ శుక్రవారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో నామినేషన్ వేశారు.ఉదయం నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండల పరిధిలో గల బొగ్గుగుడిసె చౌరాస్తా నుండి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఉండాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హామీ ఇచ్చారు.ఇయన వెంట నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్నిక ల అవగాహన కోసం మాక్ పోలింగ్ నిర్వహణ



కమ్మర్పల్లి నవంబర్ 10(సూర్య న్యూస్)రాష్ట్రంలో ఎన్నికల హుషారు పెరగడంతో విద్యార్థుల అవగాహన కోసం క్రిష్ణవేణి హై స్కూల్లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించి తద్వార ఓటింగ్ విధానం పై ప్రజాస్వామ్య ఎన్నికల విధానంతో విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారిగా విద్యార్థి రుచిత భాద్యతలు చేపట్టగా పోటీలో పాల్గొన్న అభ్యర్థుల స్థానంలో 1.వర్షిత్ 2. రాహుల్ 3.హన్సుగౌడ్4. సానిక 5.యశ్వంత్ లు రిటర్నింగ్ అధికారి రుచిత వద్ద నామినేషన్ దాఖలు చేసారు. అనంతరం వారికి వచ్చిన గుర్తులతో విద్యార్థుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించరూ తరువాత పాఠశాలలో బ్యాలెట్ బాక్స్ లను పెట్టి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలతో ఓటు హక్కు వినియోగించుకోవడానికి విద్యార్థులు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొన్నది. అనంతరం బ్యాలెట్ బాక్స్ లోని ఓట్లను లెక్కించి ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థికి (వర్షిత్ ) కుధృవీకరణ పత్రం జారి చేసి పలు అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో భారాసా ఎమ్మెల్యే నామినేషన్

**- సలబత్ పూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**- ఆలయంనుంచి ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు.**

**- హాజరైన ఎంపీ బీబీ పాటిల్,కార్పొరేషన్ చైర్మెన్,జెడ్పీ చైర్మన్.**





పిట్లం,నవంబర్10,(సూర్య మేజర్ న్యూస్) జుక్కల్ నియోజకవర్గ భారాస ఎమ్మెల్యే హన్మంత్ షిండే శుక్రవారం నామినేషన్ వేశారు.ఉదయం మద్నూర్ మండల పరిధిలోని సలబత్పూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ పూజారులు వారిని ఆశీర్వదించారు.అక్కడి నుండి ద్విచక్ర వాహనాల ర్యాలీగా,జన సద్రోహం మధ్యలో బయలుదేరి వచ్చి నామినేషన్ వేశారు.ఎమ్మెల్యే హన్మంత్ షిండేతో పాటు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు బీబీ పాటిల్,రాష్ట్ర క్రిస్టియన్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ డి.రాజేశ్వర్,మాజి జెడ్పి చైర్మన్ రాజు లతో కలిసి నామినేషన్ పత్రాలను జుక్కల్ ఎన్నికల అధికారి మనుచౌదరికి అందచేశారు.వీరి వెంట ఆయా మండలాల ఎంపీపీలు,జెడ్పిటిసిలు,సొసైటీ చైర్మెన్లు,ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచారం




రాజంపేట నవంబర్ 04 సూర్య న్యూస్: కామారెడ్డ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు రాజంపేట గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భారత రాష్ట్ర సమితి అభివృద్ధి అవగాహన కల్పిస్తూ కేసిఆర్ కు ఓటు వేయాలని సూచించారు. టిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ రవి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ ను భారీ మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు ప్రతిపక్ష పార్టీలు కొందరి నాయకులను కొంటున్నారు గానీ ప్రజలను కొనలేరని ఆయన అన్నారు. కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువ ఆత్మీయ సమ్మేళనం చూసి భాజపా, కాంగ్రెస్‌ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తా





### .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చ్కెర్నెన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 10(సూర్య మేజర్‌న్యూస్): నేడు జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనాన్ని చూసి బీజేపి, కాంగ్రెస్ పార్టీల గుండెల్లో రైళ్ళు పరిగెత్తాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చ్కెర్మెన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూరు, కోటగిరి, పోతంగల్, వర్ని, చందూరు, మోస్రా మండలాల యువకులతో యువ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వర్ని సీసీడీ లో జరిగిన ఈ సమ్మేళనంలో యువతను ఉద్యేశించి పోచారం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మన బాన్సువాడ నియోజకవర్గ దేవుడు, పేదల పెన్నిధి పోచారం శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఈ ఇరవై రోజులు మనందరం కలిసి కష్టపడి వారిని బారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పోచారం శ్రీనివాసరెడ్డి గఅహర్నిశలు కష్టపడి బాన్సువాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిపారని తెలిపారు. గత పదేళ్ళలో మొత్తం 10,000 కోట్లతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు.

పక్క నియోజకవర్గాల ప్రజలు కూడా తమకు పోచారం లాంటి నాయకుడు ఉంటే బాగుండు అనుకుంటున్నారని పేర్కొన్నారు.

పోచారం 74 సంవత్సరాల వయసులో యువకుల కంటే ఎక్కువగా పనిచేస్తున్నారు. రాజకీయంగా ఇది ఆయన చివరి ఎలక్షన్. 8వ సారి పోటీ చేస్తున్నారు. మనమందరం కలిసి ఆయనకు బ్రాహ్మాండమైన మెజారిటీ ఇవ్వాలని, ప్రత్యర్థులకు దిమ్మతిరగాలని పిలుపునిచ్చారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు అడిగితే అప్పటి ఆంధ్రా ముఖ్యమంత్రులు ఇవ్వలేదు. ఇప్పుడు మన తెలంగాణ రాష్ట్రం వచ్చింది, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పుష్కలంగా నిధులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ అయింది. రైతులు బాగుండాలనే ఉద్యేశంతో ముఖ్యమంత్రి గారు 24 గంటల కరంటు ఇస్తున్నారు. సాగు పెట్టుబడుల కోసం రైతుబందు పథకం ద్వారా ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తున్నారు. రైతుబీమా ఇస్తున్నారు. మనకంటే అభివృద్ధి చెందిన దేశాలలో కూడా రైతులకు బీమా లేదు. దమ్మున్న నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశంలో 2016 రూపాయల ఆసరా పెన్షన్లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా లక్షా నూటపదహార్లు ఇస్తున్నారు. పేదలకు ఉపయోగపడే ఇలాంటి పథకాలు మిగిలిన రాష్ట్రాలలో ఎందుకు లేవని ప్రశ్నించారు. కేసీఆర్ సమర్ధవంతమైన పాలన ఉండబట్టే ఈ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఇతర ప్రాంతాల నాయకులు వస్తారు, మీరు వాళ్ళని నిలదీసి అడగండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వడం లేదు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు, ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు, యువకుల జీవితాలు చీకటిమయం చేశారని ఆరోపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆదాని, అంబానికి అమ్మేస్తున్నాడు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారుడు. ఎందరో పేదలు ముఖ్యంగా దళితులు, గిరిజనుల జీవితాలను నాశనం చేశారు. ముఖ్యమంత్రి అవుతానని రేవంత రెడ్డి కలలు కంటున్నాడు. అలాంటి వ్యక్తులు అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల జీవితాలు నాశనం అవుతాయని జోస్యం చెప్పారు. ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి వారు అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు నాశనం అవుతాయి బాన్సువాడ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఇద్దరు కూడా నాన్ లోకల్ వాళ్ళే. పోచారం మన ఇంటి బిడ్డ, ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి మన మద్యనే ఉంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రవిందర్ రెడ్డి 2018 ఎన్నికలలో ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఓడిపోయి ఇప్పుడు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యి బాన్సువాడ నుండి పోటి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి లో చెల్లని రూపాయి బాన్సువాడ లో చెల్లుతుందా? ఆలోచించండి అంటూ సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి పెద్ద భూకబ్జాదారుడు. నేను వస్తున్నా వస్తున్నా అని రవీందర్ రెడ్డి అంటున్నాడట, రవీందర్ రెడ్డి తొడగొట్టి చెబుతున్నా, రా..ఇది బాన్సువాడ నీకు సరైన సమాధానం చెబుతామని సమాధానమిచ్చారు. బాన్సువాడ నియోజకవర్గ యువత ఎంతమంచోళ్ళో, అంత చెడ్డోళ్ళు మా నాయకుడు పోచారం శ్రీనివాసరెడ్డిపై విమర్శలు చేసే అర్హత మీకు లేదన్నారు. తల్లి ప్రేమ లోకల్ అయితే, సవితి ప్రేమ నాన్ లోకల్ వాళ్ళదిదని,

మన నాయకుడు లోకల్. తేడా వస్తే నష్టపోయేది ప్రజలు, పొరపాటుచేస్తే అయిదేళ్ళు నష్టపోతామని సూచించారు. బీజేపి అభ్యర్థి యెండలను నిజామాబాద్ పట్టణ ప్రజలు గత ఎన్నికలలో తన్నితే ఇప్పుడు బాన్సువాడకు వస్తుంన్నారని, నిజామాబాద్‌లో ఆయన ఆగడాలు ఎక్కువకావడంతో ప్రజలు ఓడిరచారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి యెండల మన దగ్గర కూడా ఆగడాలు చేయడానికి వస్తున్నాడు. మతాల మధ్య చిచ్చుపెట్టడానికి వస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులను, కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బాన్సువాడ ప్రశాంతమైన నియోజకవర్గం. కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి బతుకుతున్నాం. బిజేపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. యువకుల్లారా మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. తల్లిదండ్రుల తరువాత మీరే నాకు ఆత్మీయులు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. ఎన్నికల కోసం 100 ఓటర్లకు ఒకరుగా ఉన్న ఇంచార్జిలు గడపగడపకు వెళ్ళి ప్రచారం చేయాలి. ఇంటింటికీ ప్రచారం చేస్తూ బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం చేసిన అభివృద్ధిని తెలియజేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి. అందరం కారు గుర్తుపై ఓటు వేసి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ పోచారం రవీంధర్‌రెడ్డి, పోచారం సురేంధర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామాల యూత్ అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం ఉందని జీవన్ రెడ్డి నన్ను చాలా వేధించాడు

### 100% జీవన్ రెడ్డికి ప్రత్యర్థిని నేనే

### 50 వేల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి....

నిజామాబాద్, నవంబర్10(సూర్య న్యూస్)ఆర్మూర్ నియోజకవర్గ బి అర్ ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తనను చాలా వేదింపులకు గురి చేశాడని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. పట్టణం లో శుక్రవారం పెర్కిట్ చౌరస్తా నుంచి, అంబేద్కర్ చౌరస్తా వరకు వినయ్ రెడ్డి బారీ ర్యాలీ చేపట్టి కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. బారీ ర్యాలీలో పాల్గొన్న భారీగా మహిళలు యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి భావోద్వేగంతో ప్రసంగించారు.ఆర్మూర్ లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తన స్వంత ఇల్లుని ఖాళీ చెయించడని వినయ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీ నాయకులు జీవన్ రెడ్డి, తను ఒకటే అని ప్రచారం చేస్తున్నారని ప్రజలు పుకార్లను నమ్మొదని అన్నారు. తనను మోసం చేసిన జీవన్ రెడ్డి నీ ఎప్పటికీ వదలనని, జీవన్ రెడ్డి కి 38 కోట్లకు అమ్ముడుపోయానని అందరినీ నమ్మించే ప్రయత్నం చేస్తున్న నాయకులకు సవాల్ విసిరారు. నవసిద్దుల గుట్ట పై పచ్చి బట్టలతో వెళ్దామని సవాలు విసిరారు. అన్నట్లుగానే నామినేషన్ అనంతరం సిద్దుల గుట్ట పచ్చిబట్టలతో ఎక్కి శివాలయం లోని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాను డబ్బులకు అమ్ముడు పోలేదని, జీవన్ రెడ్డి నేను ఒకటి కాదని నిరూపించుకున్నాడు.ఆర్మూర్ లో ఎమెల్యే జీవన్ రెడ్డి వ్యతిరేకంగా తిరిగితే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు.

### మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ లో పలువురి చేరిక

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల**



వేల్పూర్,నవంబర్10,(సూర్య న్యూస్):సీఎం కేసిఆర్ గారి జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంత్రి వేముల సమక్షంలో %దీ=ూ% పార్టీలో చేరిన వివిధ మండలాల గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,యువకులు..వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వేముల ప్రశాంత్ రెడ్డి

పార్టీలో చేరిన వారు

ఏర్గట్ల మండలం తొర్తి గ్రామం కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షులు దొన్పాల్ గణేష్ మరియు కాంగ్రెస్,కార్యకర్తలు.. తడపాకల్ గ్రామం నుండి బిజెపి, నుండి యువజన సభ్యులు.. భీంగల్ మండలం బెజ్జోరా గ్రామం నుండి 25 మంది యువజన సంఘాల సభ్యులుమోర్తాడ్ మండలం షెట్పల్లి గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ యువకులువేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటి సోదరులు

మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

బాల్కొండ నియోజకవర్గ నలుమూలల అన్ని గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గారికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు.

అందులో భాగంగా... బాల్కొండ నియోజకవర్గ మోర్తాడ్ మండలం ఓడ్యాట్ గ్రామానికి చెందిన గొల్ల యాదవ సంఘ సభ్యులు 25 కుటుంబాలు,జానకం పెట్ గ్రామానికి చెందిన సర్వ సంగం,గంగపుత్ర సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానము చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ సంఘ నేతలు ముక్త కంఠంతో నినదించారు.

పలు సంఘాలు తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి వేముల హర్షం వెలిబుచ్చారు. వారి అభిమానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా నెత్తిమీద అమ్మవారు ఉంది... కేసీఆర్ సహకారం తోడుంది...





**అందుకే ప్రజలకు కావాల్సినవన్నీ జరుగుతున్నాయి..**

**కర్ణాటకలో ఉన్న పింఛన్లను పీకేస్తున్న కాంగ్రెస్...**

**అందరికీ రుణమాఫీ అందుతుంది..**

**- వేల్పూర్ మండలంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి..**

నిజామాబాద్, నవంబర్10(సూర్య న్యూస్)' నా నెత్తి మీద అమ్మవారుందేమో.. కేసీఆర్ సహకారం ఎలాగూ ఉంది.. అందుకే బాల్కొండ నియోజకవర్గంలో ప్రజల కోసం తలపెట్టిన పనులన్నీ దాదాపుగా వందశాతం చేయించగలిగాన'ని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం అక్లూర్, జాన్కంపేట్, సాహెబ్‌పేట్ గ్రామాల్లో ఆయన శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు, కులవృత్తుల వారు, యువకులు ఘన స్వాగతం పలికారు. వలగొడుగులు, డప్పుల దరువులతో దారి పొడవునా స్వాగతం పలికారు. అక్లూర్‌లో మంత్రి ఎన్నికల ప్రచారం కోసం బంజరి పటేల్ పద్మ అనే మహిళ ఐదు వేల రూపాయల ఎన్నికల ఖర్చు కోసం విరాళాన్ని అందించారు. బాల్కొండ నియోజకవర్గంలో చిన్న చిన్న గ్రామాలకు సైతం డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించానన్నారు. ఫలితంగా ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగవ్వడమే కాకుండా రైతుల భూముల విలువ కూడా డబుల్ అవుతుందని.. ఇది తనకెంతో ఆనందంగా ఉందన్నారు. జాన్కంపేట్, సాహెబ్‌పేట్ డబుల్ రోడ్డు ఇందుకు నిదర్శనమన్నారు. అక్లూరు, జాన్కంపేట్, సాహెబ్‌పేట్ గ్రామాలకు అడిగినవన్నీ, అడగనవి కూడా చేసి పెట్టానని గుర్తు చేశారు. చెక్ డ్యాం నిర్మాణంతో భూములకు, బోరు బావులకు శాశ్వతంగా ప్రాణం పోశానన్నారు. జాన్కంపేట్‌లో మరో చెక్‌డ్యాంను సైతం మంజూరు చేయించానన్నారు. దాని నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. నిజాంసాగర్ నీటిని అందించడం కోసం జాన్కంపేట్‌లో పైప్‌లైన్ నిర్మాణం కోసం భగీరథ ప్రయత్నమే చేశానన్నారు. ఫలితంగా పైప్‌లైన్ ద్వారా చెరువులోకి కావాల్సినన్ని నీళ్లు అందుతున్నాయన్నారు. జాన్కంపేట్‌లో చెక్ డ్యాం, పైప్‌లైన్ పనులు జరుగక ముందు.. కేసీఆర్ 24 గంటల కరెంటు, రైతుబంధు అందించక ముందు, ఒక్క పంట మాత్రమే పండిన రోజులు చూశామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పుట్టిన గడ్డ జాన్కంపేట గ్రామమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. జాన్కంపేట బిడ్డ జీవన్‌రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సైతం ఉన్నారన్నారు. రెండు పర్యాయాలు ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచి మూడోసారి సైతం మంచి మెజారిటీతో గెలబోతున్నారన్నారు. కర్ణాటకలో నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉన్న పింఛన్లను పీకేస్తున్నదన్నారు. పది గంటల కరెంటు హామీ ఇచ్చి ఐదు గంటలు కూడా ఇవ్వకుండా రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం రైతులకు తెలంగాణ లాంటి ఒక్క సాయమైనా చేయడం లేదన్నారు. అక్కడ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే రెండు లక్షల రూపాయలు కట్టాల్సిందేనన్నారు. ప్రతీ ఏడాది పదివేల రూపాయల బిల్లు చెల్లించాల్సిందేనన్నారు. తెలంగాణలో గ్రామ గ్రామానా కాంటాలు పెట్టి పంట ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లోకే డబ్బులు కేసీఆర్ ప్రభుత్వం వేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. అదే మహారాష్ట్రలో అయితే నియోజకవర్గానికి ఒకటి, రెండుకు మించి కాంటాలు ఉండవని, పదిశాతం ధాన్యాన్ని కూడా అక్కడి బీజేపీ ప్రభుత్వం కొనదని చెప్పారు. అందుకే అటు కాంగ్రెస్ కాంగ్రెస్ వాళ్లు కర్ణాటకకు, ఇటు బీజేపీ వాళ్లు మహారాష్ట్రకు వెళ్లి చూసి రావాలని... నేను చెప్పింది నిజమైతే టీఆరెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రధాని మోడీ ధరలు పెంచుతూ సామాన్యుడి జేబుదొంగగా మారారన్నారు. ఆసరా పింఛన్, రైతుబంధు లాంటి డబ్బు సహాయ పథకాలతో సామాన్యుడి ఇంటికి సంపద పంపుతుంటే .. మోడీ సర్కారు కేసీఆర్ ఇచ్చిన సంపదను ధరలు పెంచుతూ కొల్లగొడుతున్నదని విమర్శించారు. మోడీ పాలన 'పోశవ్వ పొతం చేస్తే మైశవ్వ మాయం చేసింది' అన్న చందంగా ఉందని, గ్రామాల్లో ప్రజలే మాట్లాడుకుంటున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ వారు అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేయని పథకాలను ఓట్ల కోసం తెలంగాణలో చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలని కోరారు. అక్కడి చేయని వారు ఇక్కడ చేస్తామని చెబుతున్నారంటే కాంగ్రెస్ మాటలు లంగా, లఫంగా మాటలు అని ప్రజలు గుర్తించాలని కోరారు. రుణమాఫీపై విపక్షాలు రైతుల్లో కావాలనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఆరోపించారు. రుణమాఫీ ప్రతీ రైతుకు అంది తీరుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం రూ. 19,600 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా.. అందులో ఇది వరకే 13 వేల కోట్ల రుణమాఫీని కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. మిగిలిన 6 వేల కోట్ల రుణమాఫీ తప్పకుండా వందశాతం పూర్తవుతుందన్నారు. ఇక్కడ రుణమాఫీ అందడం ఆలస్యమైన రైతులకు కూడా త్వరలోనే అందుతుందని, ఇందుకు నా జిమ్మేదారేనని భరోసా ఇచ్చారు. ఈ గ్రామాలు తన తండ్రి దివంగత వేముల సురేందర్‌రెడ్డికి ఆత్మీయ గ్రామాలని మంత్రి గుర్తు చేశారు. ఇక్కడి ప్రజల్లో ఆయన జ్ఞాపకాలు నిలిచిపోయాయన్నారు. ప్రచార సందర్భంగా మంత్రితో పాటు గ్రామస్తులు, కార్యకర్తలు, నాయకులు వేముల సురేందర్ రెడ్డిని స్మరించుకున్నారు.

## గల్ఫ్ కార్మికుల హక్కుల సాధన కోసం ఆర్మూర్ బరిలో పార్టీ నుండి గల్ఫ్ ఉద్యమ నాయకుడు రాకేష్ యాదవ్ బూస నామినేషన్ దాఖలు..

కాలెక్టరెట్,నవంబర్10(సూర్య న్యూస్)లిగల్ఫ్ కార్మికుల హక్కుల సాధన కోసం,ఎన్నారై పాలసీ చేయాలని కోరుతూ ఆర్మూర్ నియోజకవర్గ బరిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గల్ఫ్ కార్మిక ఉద్యమ నాయకుడు రాకేష్ యాదవ్ బుస గారు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజు గౌడ్ గారితో కలిసి నామినేషన్ వేయడం జరిగింది.లి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నారై పాలసీ చేయాలని గత పది సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, తీవ్ర ఆగ్రహంతో ఉన్న గల్ఫ్ కార్మికులందరూ తమ వాణి వినిపించడానికి ఇదే సరైన సమయం అని భావించి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పది నియోజకవర్గాల్లో గల్ఫ్ కార్మికులు చందాలేసుకొని మరి ఎమ్మెల్యే అభ్యర్థులను బరిలో నిలుపుతున్న సందర్భంలో వారి ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి వారి యొక్క అభ్యర్థన మేరకు ఆర్మూర్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో దాదాపు పది నియోజకవర్గాల్లో కామన్ సింబల్ వచ్చేందుకు వారికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున %దీ.ఖీతీశీఎ% ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించింది. ఆర్మూర్ నియోజకవర్గంలో దాదాపుగా 80 వేల ఓటును ప్రభావితం చేయగలిగిన గల్ఫ్ కార్మికుల పక్షాన ఎన్నో ఉద్యమాలు నిర్వహించి గల్ఫ్ జేఏసీలో కీలకంగా వ్యవహరిస్తున్న లిరాకేష్ యాదవ్ బుసలి గారిని %ూ×ఖీదీ% పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయించి నామినేషన్ వేయడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 15 లక్షల ఓటర్లు ఉన్న గల్ఫ్ కార్మికులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా తమ గోడు వినిపించుకోలేని పరిస్థితిలో ఉన్న ఈ చెవిటి, మూగ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్రవ్యాప్తంగా గల్ఫ్ కార్మిక సోదరులు ఓటు అనే వజ్రాయుధం ద్వారా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకొని లిఆర్మూర్, బాల్కొండ, నిర్మల్, కోరుట్ల, వేములవాడ, సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, చొప్పదండి, పెద్దపల్లి,లి నియోజకవర్గాలలో అభ్యర్థులను నిలపడం జరిగింది. కచ్చితంగా ప్రభుత్వానికి తగిన గుణపాఠం గల్ఫ్ కార్మికులు ఈ యొక్క ఎన్నికల్లో చెప్పబోతున్నారని దానికోసం ఇప్పటికే వివిధ దేశాల్లో ఉంటున్న ఓటర్లందరూ తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రజలను ఐక్యం చేస్తూ తమ సత్తా ఈ ఎన్నికల్లో చూపించాలని ఉద్దేశంతో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. కావున ఆర్మూర్ తో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలో పోటీ చేస్తున్న గల్ఫ్ కార్మిక నాయకులకు అత్యధిక ఓట్లు సింహం గుర్తుపైన వేసి గెలిపించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కోరుతుంది.